# మెరుపు వెనుక ఉరుము

## చందు సోంబాబు

తలుపు బిగించి బిక్కుబిక్కుమంటూ కూర్చుంది స్వప్న. ఆమె భయంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతోంది.

చీకటి పెరుగుతున్నకొద్దీ ఆమెలో టెన్షన్ కూడా ఎక్కువ అవుతోంది. గంటనించి ఒకటే వాన. మెరుపులు. ఉరుములు.

ఆ రాత్రి ఎలా గడుస్తుందో ఆమెకి తెలీడం లేదు. నిజానికి ఆమెకి ఒంటరిగా వుండడం అలవాటే! అది కొత్తేమీ కాదు.

ఆమె భర్త నరేంద్ర. ఇంజనీరు. నెలకి పదిహేను రోజులు కేంపులో వుంటాడు. కేంపు వెళ్లి పదిరోజులు దాటింది. రోజూ ఫోన్ చేస్తాడు. రెండు రోజులుగా ఫోన్ అవుటాఫ్ ఆర్డర్. ఎప్పుడొస్తాడో తెలీదు.



ఆమె భయానికి కారణం పక్క ఫ్లాట్లో హత్య జరిగింది. హతురాలు పారిజాతం. అందంగా వుంటుంది. అణుకువగా వుంటుంది. ఆమెతో స్వప్నకి పరిచయం వుంది.

పారిజాతం భర్త రాఘవ. అతను మామూలుగా ఆఫీసుకి వెళ్లిన తర్వాత హత్య జరిగింది. టెలిఫోన్ వైర్‌తో పీక బిగించి చంపేశాడు హంతకుడు.

ఇంట్లో వస్తువులు ఏమీ పోలేదు. ఆమె ఒంటిపై నగలూ అలాగే వున్నాయి. ఇంట్లో ఏ వస్తువు కోసమూ వెదికిన ఆనవాళ్లు లేవు.

హత్య ఎందుకు జరిగిందీ కారణం తెలీ లేదు. ఉదయం పదకొండు గంటల నుంచీ హడావుడి. పోలీసులు, జనం... ప్రతి ఫ్లాట్లో వున్నవాళ్లని ప్రశ్నలతో వేధించారు పోలీసులు.

పారిజాతం వ్యక్తిగత విషయాల గురించీ, ఆమె భర్త రాఘవ గురించీ, ఇంటికి వచ్చి వెళ్లే వారి గురించీ ఎన్నోవిధాలుగా విచారించారు. వాచ్‌మెన్ హత్య జరిగిన సమయంలో బయటినుంచీ ఎవరూ రాలేదని చెప్తున్నాడు.

మరి హత్య ఎలా జరిగింది?

ఆమె భర్తే ఈ హత్య చేశాడని అనుమానించడానికి వీల్లేదు. భర్త ఆఫీసుకెళ్లేటప్పుడు కింది వరకూ వచ్చి సాగనంపిందని చూసినవాళ్లు చెప్తున్నారు.

రాఘవ, పారిజాతం చాలా అన్యోన్యమైన దంపతులని విచారణలో తేలింది.

రాఘవ కన్నీరుమున్నీరుగా ఏడ్చాడు. అతన్ని ఓదార్చడం ఎవరికీ సాధ్యం కాలేదు. వాళ్లిద్దరూ తరచుగా కలిసి బయటకు వెళ్లే వారు. శెలవు రోజున ఏ పార్కుకో, సినిమాకో వెళ్లి హోటల్లో భోజనం చేసి వచ్చేవాళ్లు. వాళ్లకు పెళ్లయి రెండేళ్లు. ఇంకా పిల్లలు పుట్ట లేదు.

పారిజాతంలాంటి మంచి అమ్మాయిని హత్య చేయాల్సిన అవసరం ఎవరికున్నదో అర్థం కావడం లేదు.

గదిలో లైట్లు ఆరిపోయాయి. స్వప్న అదిరి పడింది. చీకటి... నిశ్శబ్దం. బయట వాన కురుస్తున్న శబ్దం వినిపిస్తోంది. మంచంమీద నుంచి కదల్లేని నిస్సహాయత. కాళ్లు ఆడ్డంలేదు. ఆమె గుండె చేస్తున్న చప్పుడు ఆమెకే భీతిని కలిగిస్తోంది. శరీరమంతా చిరుచెమటలు పోశాయి.

పారిజాతం దెయ్యమై తన గదిలోకి వస్తుందేమో! చిరుగాలికి వణికే చిగురుటాకులా వణికిపోయింది ఆమె శరీరం. గొంతు పొడారిపోతోంది. మంచం దిగాలంటే భయం.

మంచినీళ్లు తాగాలి! ఏడుపొస్తోంది. ఇంకో సారి ఒంటరిగా వుండకూడదు. వెళ్తే భర్తతో కేంపుకెళ్లాలి. లేకపోతే ఎవరైనా ఫ్రెండింటికి

పోవాలి. అదీ కాకపోతే పుట్టింటికి వెళ్లిపోవాలి. ఆమె బుర్ర ఎంత వేగంగా ఆలోచిస్తోందో, అంతకంటే భయం ఆమె మనసును తొలిచేస్తోంది.

భర్త వచ్చేస్తే బాగుండును. ఎక్కడున్నాడో? దిక్కుమాలిన ఫోన్. సమయానికి పనిచెయ్యడం లేదు.

ఏదో చప్పుడు. గుండె ఝల్లుమంది. చెవులు రిక్కించి విన్నది. అడుగుల చప్పుడు. అదీ తన ఫ్లాట్ ముందు. తలుపు దగ్గరే...

హంతకుడేమో? మళ్ళీ ఎవరికోసం? కొంపదీసి తనని చంపడానికి కాదు కదా? పారిజాతంతో తనకి పరిచయం వుందని తెలిసిందా?

తననెందుకు చంపుతాడు.

తను అతన్ని చూడలేదు. అతను హత్య చేస్తుండగా అంతకంటే చూడలేదు. తనని చంపవలసిన అవసరం ఏముంటుంది? మరి తలుపు దగ్గర తచ్చాడుతోంది ఎవరు?

ఆమెకు ఏడుపొస్తోంది. మళ్లీమళ్లీ ఏడవాలనిపిస్తోంది.

నరకంగా వుంది స్వప్నకి. ఏదోలా ఇంట్లోంచి బయటపడి పారిపోవాలనిపిస్తోంది. కానీ ఆ అవకాశం ఏది? కరెంటు లేదు. బయట వాన...

గుమ్మం బయట అడుగుల చప్పుడు స్పష్టంగా వినిపిస్తోంది. మంచంమీద నుంచి తెగింపుతో కిందికి దుమికి చీకట్లోనే మంచం కిందికి దూకి పిల్లిలా నక్కి పడుకుంది. పది నిమిషాలు గడిచాయి.

కళ్లు మిరుమిట్లు గొలిపేలా లైట్లు వెలిగాయి.

స్వప్న ఊపిరి పీల్చుకుంది. ఫాన్ గిరగిరా తిరగడం మొదలుపెట్టింది.

మెల్లగా మంచం కిందనుంచి బయటకి వచ్చింది. కూజాలో నీళ్లని గ్లాసులోకి ఒంపుకుని తాగుతూ పెదవుల్ని తడుపుకుంది.

పిల్లిలా తలుపు దగ్గరకి నడిచింది. తలుపుకున్న సీక్రెట్ 'ఐ'లోంచి చూసింది.

అంతే! 'హమ్మయ్య' అనుకొంది.

కారిడార్‌లో నుంచుని సిగరెట్ కాలుస్తున్నాడు శ్రీనివాస్.

అతను తన పక్క ఫ్లాట్లో వుంటున్నాడు. హత్య జరిగిన ఫ్లాట్‌కీ, అతనుంటున్న ఫ్లాట్‌కీ మధ్య తను వుంటోంది.

తలుపు తీసింది స్వప్న. ఆ చప్పుడుకి వెనక్కి తిరిగాడు శ్రీనివాస్.

పలకరింపుగా నవ్వింది స్వప్న. అతను కూడా స్మైల్ చేశాడు.

''ఏం చేస్తున్నారిక్కడ?'' అడిగింది.

''భోజనానికి వెళ్లాలని నించున్నాను. వాన తగ్గడం లేదు'' చెప్పాడు. స్వప్న అటూ ఇటూ చూసింది. అంతా నిర్మానుష్యంగా వుంది. రెండడుగుల బయటకు వేసింది స్వప్న.

''పాపం! పారిజాతాన్ని అన్యాయంగా హత్య చేశారు'' అంది.

శ్రీనివాస్ ఉలిక్కిపడ్డాడు.

''నేనా?'' అన్నాడు.

''నిజమే పాపం! హత్య చాలా తెలివిగా జరిగింది. ఇప్పటివరకు 'క్లూ' దొరకలేదంటే హంతకుడు ఈపాటికి ఏ కలకత్తాకో పారిపోయి వుంటాడు''

''ఏం చచ్చాడో వెధవ చచ్చిపోను. దొరికితే ఉరితియ్యాలి'' అంది కసిగా స్వప్న.

''ఉరిశిక్ష చాలదు మేడమ్. ఇంకా కఠినమైన శిక్ష వెయ్యాలి. పాపం రాఘవ గారిని చూస్తే జాలివేస్తోంది!'' అతనా మాటలు అంటుంటే రాఘవ వాళ్ల ఫ్లాట్‌కేసి చూసింది స్వప్న.

తలుపు తాళం వేసి వుంది.

''మీ ఆవిడ లేదా?'' అడిగింది. స్వప్నకి తెలుసు ఆమె పుట్టింటికి వెళ్లిందని. కావాలనే మాటలు పెంచడానికి అడిగింది.

''వాళ్ల వూరు వెళ్లింది''.

''ఎప్పుడొస్తుంది!''

''పది రోజుల్లో రావచ్చు. మీవారు కేంపు నుంచి రాలేదనుకుంటాను?''

''ఊ'' అంది.

అతను నవ్వాడు.

''అంటే మనిద్దరమే వున్నామన్నమాట''.

ఆమాటలెందుకో నచ్చలేదు స్వప్నకి. కానీ ఏమీ అనలేకపోయింది. వాన జోరు పెరిగింది. కరెంటు మళ్లీ పోయింది. ''బాప్‌రే'' కీచుగా అరిచింది స్వప్న.

''వ్వాట్ మేడమ్'' అడిగాడు శ్రీనివాస్.

''నాకు భయంగా వుంది!'' అంది.

అతను గట్టిగా నవ్వాడు.

''ఇప్పుడు పది కూడా కాలేదు. ఇప్పుడే ఇలా భయపడితే తెల్లవార్లూ ఎలా గడుపుతారు?''

అతను హేళనగా అన్నాడనిపించింది.

''అదే తెలీడం లేదు. ఫోన్ కూడా పనిచెయ్యడం లేదు'' ఆమె గొంతులో సన్నని వణుకు.

''మీ ఫ్రెండ్స్ ఇంటికి వెళ్లకపోయారా?''

''ఈ వానలోనా?''

''నేను దింపుతాను!''

''వానగా వుందని భోజనానికి వెళ్లలేదు మీరు! నాకోసం వానలో వస్తారా?''

శ్రీనివాస్ నవ్వాడు.

''మీరున్న పరిస్థితిలో మీకు సాయపడాలనిపించింది''.

''ఇంత రాత్రివేళ వెళితే బాగోదు. రేపు వెళతాను. ఈ రాత్రికి మీరు నాకు తోడుగా వుండకూడదూ!'' ఆశగా అడిగింది.

నిజానికి అతనంటే స్వప్నకిదివరలో మంచి అభిప్రాయం లేదు. అతని చూపు నచ్చేది కాదు. కానీ ఇప్పుడు తప్పదు. అవసరం అలాంటిది.

''నేను మగవాణ్ని. బాగుంటుందా?'' అన్నాడు.

''ఎవరికి తెలుస్తుంది? పొద్దున్నే మీరు వెళ్లిపోతారు.''

''సరే'' అన్నాడతను.

ఆమె ఊపిరి పీల్చుకుంది. అతనితో రాత్రివేళ ఒంటరిగా... ఒకవేళ భర్త ఆ సమయంలో వస్తే అన్న ఆలోచన కూడా ఆమెకి రాలేదు.

అతను చీకట్లోనే తాళం వేసి వచ్చాడు.



## సెక్సీ మాలిన్

రాంగ్లర్ కంపెనీకి మోడల్‌గా సెక్సీ లుక్స్ వేసే మాలిన్‌కి మోడల్‌గా బోలెడు డిమాండుంది. స్వదేశం స్వీడన్‌లో ఈ పిల్లను ఎవరూ సరిగ్గా గుర్తుపట్టలేరు కాని, మిగతా దేశాల్లో మాత్రం కనిపిస్తే వెంటపడతారు. ఈమధ్యనే ఇండియాలో కూడా అడుగుపెట్టింది. ఇండియాలో అమ్మాయిలకంటే అబ్బాయిలు బావుంటారట. ఎవర్నయినా లవ్వాడమంటే అంత టైమెక్కడుంది? పొద్దస్తమానం మాడల్ షోలు, కెమెరాల ముందు నిలబడ్డం ఇదే గొడవ అంటుంది.



## జీన్స్ పిల్ల – షెరిజాదే

న్యూపోర్ట్ జీన్స్ యాడ్స్‌లో అదిరేటి డ్రస్సులేస కుర్రకారు గుండెల్ని బెదరగొట్టే ఈ టీనేజి సుందరి పేరు షెరిజాదె. సెవెంటీన్ ఎల్లె, కాస్మోపాలిటన్ మ్యాగజైన్స్ ముఖచిత్రాల్లో అందాలు ఆరవేసే షెరిజాదె ఇంకా కాలేజీలో చదువుకుంటోంది.

'అమ్మా నాన్నలతో వుంటున్నా, స్వంతంగా డబ్బు సంపాదించుకుని నా ఖర్చులు నేనే పెట్టుకుంటేనే థ్రిల్ అంటుందీ అమ్మాయి. షెరికి ఒక బాయ్‌ఫ్రెండ్ వున్నాడట. ఆ కుర్రాడు ఈ కుర్రదాని మీద కవిత్వం కూడా చెబుతున్నాడు.

అతనితోపాటు లోపలికి వచ్చి తలుపు గడియ పెట్టింది.

చీకటిలో తడుమకుంటూ నడుస్తూ తూలి అతని మీద పడింది. అతను అమె పడిపోకుండా పొదివి పట్టుకున్నాడు.

కొన్ని క్షణాలు అతని చేతుల్లో అలాగే వుండిపోయింది స్వప్న.

ఆమెని విడిచిపెడుతూ 'సారీ' అన్నాడు.

ఆమె సిగ్గుపడింది.

చీకట్లో కనిపించక తనే అతనిపై పడింది. తను చెప్పవలసిన 'సారీ' అతనే చెప్పాడు. ఆ క్షణంలో స్వప్నకి అతనిపైన వున్న దురభిప్రాయం చోటులో 'మంచివాడు' అన్న భావన కలిగింది.

గడియారం పదకొండు గంటలు కొట్టింది. సరిగ్గా ఆ సమయంలో లైట్లు వెలిగాయి.

''హమ్మయ్య'' ఆమె ఊపిరి పీల్చుకుంది.

''మీరింత 'పిరికి' అనుకోలేదు'' అన్నాడు శ్రీనివాస్.

ఆమె సిగ్గుపడింది.

''మీరు భోజనం చేయలేదు కదూ!'' అంది.

''అవును''

''చపాతీలున్నాయి. తింటారా?''

''ఊహు. ఆకలి పోయింది'' అన్నాడు ఆమెకేసి చూస్తూ.

ఆమె అందాన్ని అతను కళ్లతో తాగుతున్నాడు. అతను తన ఒంటిని శల్యపరీక్ష చేస్తున్నాడని తెలుస్తున్నా ..., ఏమీ అనలేని పరిస్థితి.

ఆ రాత్రి ఎలా గడుస్తుందోనన్న గుబులు.

పరాయి మగాడితో ఇదే మొదటిసారి... ఇలా ఒంటరిగా...

చక్కని ముఖం, చిన్న నోరు, నల్లని కళ్లు, నున్నని చంపలు... ఎర్రని పెదవులు...గుండ్రని భుజాలు...

లోనెక్ బ్లౌజ్... వక్ష శిఖరాల చీలికని స్పష్టంగా ఏకరువుపెడుతోంది.

మడతపడిన నడుము. తెల్లని పొట్ట... చీర కుచ్చెళ్ల కిందగా పెట్టడంచేత లోతుగా బొడ్డు కనిపిస్తోంది.

ఆమె అంగాంగంలోనూ సౌందర్యం ఇమిడిపోయి వుంది.

''నిజంగా నువ్వెంత దురదృష్టవంతురాలివి?'' అన్నాడు శ్రీనివాస్.

''దేనికి''

''నీ అంత అందమైనదాన్ని వదిలి నెలకి పదిహేను రోజులు కేంపుల్లో నీ భర్త వుంటున్నాడంటే ఏమనాలి?''

స్వప్న మాట్లాడలేదు.

''నేనెక్కడ పడుకోను'' అడిగాడు.

అప్పటివరకు ఆ సంగతే ఆలోచించలేదు స్వప్న. ఉన్నది డబుల్ కాట్ ఒక్కటే. తప్పితే హాల్లో సోఫా వుంది. అతను హాల్లో పడుకుంటే తను గదిలో ఒంటరిగా పడుకోలేదు. అంతగా భయం ఆమె మనసులో పేరుకుపోయింది.

''మంచంపైన అటుచివరగా మీరు పడుకోండి. ఇటు నేను పడుకుంటాను'' అంది.

''సరే'' అని లైటు తీసేశాడు. గదిలో బెడ్‌లైట్ మాత్రం వెలుగుతోంది.

వాన తగ్గలేదు. ఎక్కడో ఫెళఫెళమని శబ్దం చేస్తూ పిడుగు పడ్డ శబ్దం. భయంతో ఆమె గుండె అదిరిపోయింది. గభాల్న అతని పక్కకి దొర్లింది.

''మరీ అంత భయం అయితే ఎలా?'' చొరవగా ఆమె వీపుచుట్టూ చేతిని వేశాడు.

ఆ క్షణంలో ఆమె ఏమీ అనలేదు. ఆలోచించుకునే లోగానే.. అతని చెయ్యి ఆమె వీపుపైన నిమరడం మొదలుపెట్టింది.

అతని చేతిని తీసేయబోయింది. అతను ఆ అవకాశం ఇవ్వలేదు. ఆమెని దగ్గరగా లాక్కున్నాడు. అతని చేతులు ఆమెని తడవడం ప్రారంభించాయి.

''ప్లీజ్... నాకిష్టంలేదు''

''స్వప్నా ప్లీజ్... ఇది ఏనాటి ఋణమో! అవకాశం దొరికింది. దొరికిన ఛాన్సుని పోగొట్టుకోకూడదు. ఇది ఎవరికీ తెలీదు నీకూ నాకూ తప్ప. ఒక మధురమైన అనుభూతిని మనం పంచుకుందాం!'' ఆమె పెదవుల పైన ముద్దు పెట్టుకున్నాడు. అసంకల్పితంగానే స్వప్న అతనిపైకి దొర్లింది.

శ్రీనివాస్ చేతుల్లో ఆమె పూర్తిగా బందీ అయిపోయింది. ఆ గదిలో గాలివాన మొదలైంది.

మర్నాడు ఫ్లాట్లోంచి బయటకి రాలేదు స్వప్న. గతరాత్రి తన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ కూర్చుంది. తనవల్ల భర్తకి ఏదో అన్యాయం జరిగిపోయిందన్న భావన మాత్రం కలగలేదు స్వప్నకి.

శ్రీనివాస్ అన్నట్టు 'ఓ మధురమైన అనుభవం...' నిజమే! తనకు పెళ్లయిన ఈ నాలుగేళ్లలో భర్త దగ్గర పొందని అనుభవాన్ని, సుఖాన్నీ తను రాత్రి పొందింది.

అదే మొదటిది... ఆఖరిది.. మళ్లీ శ్రీనివాస్‌కి అలాంటి అవకాశం ఇవ్వదు. అందుకనే ఆ రాత్రికి స్నేహితురాలు నిర్మల ఇంటికి వెళ్లడానికి తయారై శ్రీనివాస్ రాకముందే వెళ్లిపోవాలని డోర్ లాక్ చేసి కిందికి వచ్చింది.

అంతే! షాక్ కొట్టినట్టు నిలబడిపోయింది. శ్రీనివాస్ చేతులకి బేడీలు వేసి పోలీసులు జీపులో ఎక్కిస్తున్నారు. మిగిలిన ఫ్లాట్స్‌లో వున్నవాళ్లు ఏవో మాట్లాడుకుంటున్నారు. కదులుతున్న జీపులోంచి శ్రీనివాస్ స్వప్నని చూశాడు. అతని పెదవులపైన ఓ నవ్వు... ఆ నవ్వులో ఏదో హేళన...

వాచ్‌మెన్ కేసి చూస్తూ అడిగింది స్వప్న.

''బాలయ్యా, అతన్నెందుకు పోలీసులు తీసుకెళ్తున్నారు?''

''అంతా కలికాల మహత్యం తల్లీ! పారిజాతం అమ్మగోర్ని చంపింది అతనేనట!''

''శ్రీనివాస్ పారిజాతాన్ని చంపాడా?'' ఆశ్చర్యంగా అడిగింది.

''అవునమ్మా. ఆ అమ్మగార్కి, ఈ వెధవకీ మధ్య అక్రమ సంబంధం వుందట! ఇద్దరికీ మధ్య ఏదో పేచీ వచ్చి చంపేశాడట!''

''అ...క్ర...మ... సం...బం..ధ...మా?''

అంటే...

అంటే... తనని కూడా ఎప్పుడో...?

శ్రీనివాస్...

స్వప్న కాళ్లకింద భూమి కదలుతున్నట్లుగా అనిపించింది.

మొహాన చిరు చెమటలు పోశాయి.

''శ్రీనివాస్‌కి కోర్టులో శిక్షపడి.. ఉరితీస్తే బాగుండును'' అని మనసులో అనుకుంటూ.. రోడ్డుమీదికి వచ్చింది స్వప్న.

కకావికలమైన మనసుతో ఆటో ఎక్కింది స్వప్న. ★